


అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యం



# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 08 డిసెంబరు , 2025 | పేజీలు : 04


# కనిపించని 'జోష్'!

**ఖర్చుకు వెనకడుగు...**
**గత ఎన్నికల్లో పోటీచేసిన వారి పరిస్థితుల దృష్ట్యా..**
**ఆచితూచి అడుగేస్తున్న అభ్యర్థులు**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో జోష్ ఏ మాత్రం కనిపించడంలేదు. ఎన్నికల్లో డబ్బు ఖర్చుపెట్టేందుకు అభ్యర్థులు వెనకడుగు వేస్తున్నారు. గత ఎన్నికల్లో పోటీచేసి ఓటమి పాలైన వారే కాకుండా... గెలిచిన వారు కూడా అప్పుల పాలవ్వడం... పలువురు ఆత్మహత్యలు చేసుకోవడం లాంటి సంఘటనలు రాష్ట్రవ్యాప్తంగా చోటుచేసుకోవడంతో గత సంఘటనల దృష్ట్యా డబ్బును ఖర్చు చేసేందుకు ఆచితూచి అడుగులు వేస్తున్నారు.**




**ప్రజాపక్షం/సూర్యాపేట :** సూర్యాపేట జిల్లాలో మొత్తం 486 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ప్రభుత్వం ప్రకటించిన రిజర్వేషన్‌ల ప్రకారం ఎస్‌సిలకు 91, ఎస్‌టిలకు 111, బిసిలకు 68, జనరల్ కేటగిరికి 216 స్థానాలు కేటాయించింది. వీటిలోనే మహిళలకు 202 స్థానాలను రిజర్వేషన్ కల్పిస్తూ ఖరారు చేయగా రాష్ట్ర ఎన్నికల కమీషన్ మూడు విడుతలుగా ఈనెల 11 (తొలి విడుత), 14 (రెండవ విడుత), 17 (మూడవ విడుత) ఎన్నికలు నిర్వహించేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఇప్పటికే జిల్లాలో మూడు విడుతలుగా జరిగే ఎన్నికలకు నామినేషన్ ప్రక్రియ పూర్తి అయ్యింది. మొదటి విడతలో ఆత్మకూర్(ఎస్), జాజిరెడ్డిగూడెం, మద్దిరాల, నాగారం, నూతనకల్, తిరుమలగిరి, తుంగతుర్తి, సూర్యాపేట మండలాల్లో 159 గ్రామ పంచాయతీలకు 1442 వార్డులకు ఎన్నికలు జరగనుండగా ఇప్పటికే స్క్రూటిని, విత్‌డ్రాలు పూర్తి కాగా సర్పంచ్ బరిలో 473 మంది, వార్డుల్లో 2911 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. రెండవ విడతలో అనంతగిరి, చిలూకురు, చివ్వెంల, కోదాడ, మోతె, మునగాల, నడిగూడెం, పెన్‌పహాడ్, మండలాల పరిధిలో 181 గ్రామ పంచాయతీలకు 1628 వార్డులకు ఎన్నికలు జరగనుండగా నామినేషన్ల ప్రక్రియ పూర్తియి స్క్రూటిని, విత్‌డ్రాలు పూర్తి కావడంతో సర్పంచ్ బరిలో 1447 మంది, వార్డుల్లో 4378 మంది బరిలో ఉన్నారు. మూడవ విడత చింతల పాలెం, గరిడేపల్లి, హుజూర్‌నగర్, మఠంపల్లి, మేళ్ళ చెర్వు, నేరేడుచర్ల, పాలకవీడు మండలాల్లోని 146 గ్రామ పంచాయితీలకు 1318 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ గ్రామ పంచాయితీలలో నామినేషన్ ప్రక్రియ కొనసాగుతుంది. ఇప్పటి వరకు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం సర్పంచ్ బరిలో 1052 మంది, వార్డులకు 3493 మంది నామినేషన్లు దాఖలు చేశారు. స్క్రూటిని, విత్‌డ్రాలు పూర్తికాకపోవడంతో ఎన్నికల బరిలో ఎంత మంది నిలుస్తారన్నది తెలియాల్సి ఉంది. ఇందులో 10కి పైగా గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమైనట్లు తెలిసింది. ఈ వివరాలను అధికారులు నేటికి అధికారికంగా ప్రకటించలేదు. మూడు విడతల్లో జరిగే ఎన్నికలకు నామినేషన్ ప్రక్రియ పూర్తైన తరువాత ప్రచారానికి ఎన్నికల కమీషన్ 10 రోజుల గడువు ఇచ్చింది. ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు తమకు ఓటు వేయాలని ఇంటింటికి వెళ్ళి ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. కానీ ప్రచారంలో ఏ మాత్రం జోష్ కనపడడం లేదు. ఎన్నికలు వచ్చాయంటేనే మొదటి నుండి ఓటర్లకు పండుగ వాతావరణమే ఉంటుంది. వారిని తమ వైపు తిప్పుకునేందుకు అభ్యర్థులు మందు, విందుతోపాటు ఇతర తాయిలాలు ఇచ్చి మచ్చిక చేసుకునేవారు. నేడు ఆ పరిస్థితి జిల్లాలో ఎక్కడా కనపడడం లేదు. తమ గుర్తుకు ఓటు వేయాలంటూ రెండు చేతులు జోడించి దండాలు పెడ్తున్నారే తప్ప వారికి ఏమి ఇవ్వని పరిస్థితి నెలకొంది.

**ఖర్చుకు వెనకడుగు...**

ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు ఖర్చుకు వెనకడుగు వేస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో జరిగే ఎన్నికలలాగా ప్రతి రోజు గ్రామాలలో ర్యాలీలు తీసి మందు, విందులు ఇచ్చే వారు. పోలింగ్‌కు రెండు రోజుల ముందు నుంచి ఓటుకు రూ. 3 వేల నుండి రూ. 5 వేల వరకు పంపిణీ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో గతంలా అభ్యర్థులు డబ్బులను ఖర్చు పెట్టేందుకు సాహసించడంలేదు. గత ఎన్నికల్లో పోటీచేసిన వారి పరిస్థితుల దృష్ట్యా నేడు ఎన్నికలబరిలో నిలిచిన అభ్యర్థులు దూకుడుగా వ్యవహరించకుండా ఆచూతూచి అడుగులు వేస్తున్నారు. పంచాయతీ ఎన్నికల్లో గతంలో పోటీచేసి ఓడిపోయిన, గెలుపొందిన అభ్యర్థులు అనేకమంది అప్పులపాలు కావడం, కొంత మంది చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు కూడా అనేకం ఉండడంతో డబ్బును ఖర్చు చేసేందుకు వెనకడుగు వేస్తున్నారు. గతంలో పనిచేసిన సర్పంచ్‌లు గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు లక్షల్లో ప్రభుత్వం ఇవాల్సి ఉం ది. నేటికి ప్రభుత్వం వాటిని విడుదల చేయకపోవడంతో అప్పుల పాలైన పరిస్థితి. దీనిని దృష్టిలో ఉంచుకొని ఎన్నికల్లో డబ్బులను నీళ్ళలా ఖర్చు చేయకుండా పొదుపు చేస్తున్నారు. దీంతో ఎన్నికల్లో జోష్ కనపడడంలేదు.

# కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి

**పదేండ్లలో ప్రగతి పథంలో దేవరకొండ నియోజకవర్గం.... సిఎం మాట్లాడే తీరు ఆక్షేపనీయం**
**ఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్**



**ప్రజాపక్షం/దేవరకొండ;** కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేళ్లలో ప్రగతి పథంలో దేవరకొండ నియోజకవర్గం ముందుకు సాగిందని ఆయన గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడే తీరు ఆక్షేపనీయం అని ఆయన అన్నారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని రెండు సంవత్సరాలలో దేవరకొండకు చేసిన అభివృద్ధి శ్యూనం అని బిఆర్ఎస్ హాయాంలోనే దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి చెందిందని ఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో నియోజకవర్గంలో రోడ్ల కోసం రూ. 600 కోట్లు మంజూరు చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. బిఆర్ఎస్ హయాంలో మంజూరు అయిన రోడ్లు పూర్తి చేస్తే చాలు అని ఆయన తెలిపారు. రెండేళ్లుగా కేసీఆర్ మీద, బిఆర్ఎస్ పార్టీ మీద పడి ఏడ్వడం తప్ప నువ్వు చేసిందేముంది రేవంత్‌రెడ్డి, విజయోత్సవాలు అంటూ విచ్చలవిడిగా తిరుగుతూ, వికృతంగా మాట్లాడడం వల్ల చేయనివి చేసినట్లు అయిపోవు అని ఆయన అన్నారు. బిఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని పచ్చి అబద్దం చెబుతున్న రేవంత్‌రెడ్డి 6,47,479 రేషన్ కార్డులను మంజూరు చేసింది అబద్దమా అని అన్నారు. గతంలో కార్డు మీద నాలుగు కేజీల బియ్యం మాత్రమే ఇస్తే, బిఆర్ఎస్ ప్రభుత్వం దాన్ని ఆరు కేజీలకు పెంచి కుటుంబంలో ఎంత మంది ఉంటే అంత మందికి ఇచ్చింది అబద్దమా అని ఆయన అన్నారు. నల్గొండ ప్రజల మీద కక్షకట్టింటి ఎవరు ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టును నెవర్ ఎండింగ్ ప్రాజెక్టుగా డిజైన్ చేసింది ఎవరు, ప్రాజెక్టును పడావుపెట్టింది ఎవరు అని ఆయన ప్రశ్నించారు. ఈవిలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు టివిఎన్‌రెడ్డి, వల్లపురెడ్డి, దస్రునాయక్, బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు, నియోజకవర్గ అధ్యక్షులు కృష్ణ, చంద్రమౌళి, పరమేష్, జానీబాబా, రాములు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు వర్గాలకు ప్రభుత్వం పెద్దపీట

**నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**



**ప్రజాపక్షం/చిట్యాల:** తెలంగాణ రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన దిశలో అనేక సంక్షేమ పథకాలతో ముందుకెళ్తుందని నల్లగొండ జిల్లా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. ఆదివారం మండలంలోని గుండ్రాంపల్లి, సుంకెనపల్లి, పేరేపల్లి, వెలిమినేడు, తాళ్ళవెల్లంల, పిట్టంపల్లి, ఎలికట్టె తదితర గ్రామాలలో సర్పంచ్ ఎన్నికల ప్రచార సభలలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 11న జరుగనున్న సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ బలపర్చిన సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. బడుగు, బలహీన ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉండి అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. సన్నబియ్యం పంపిణీ, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు లాంటి పథకాలు ప్రజల మన్ననలను పొందాయన్నారు. డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్‌నేత మాట్లాడుతూ బడుగు జీవుల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, వారి సమస్యల సాధన ఆ పార్టీకే సాధ్యమౌతుందని, కాంగ్రెస్ పార్టీని ఓటర్లు బలపర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మి నర్సింహ్మా, పిఏసిఎస్ చైర్మన్ రఘుమారెడ్డి పాల్గొన్నారు.



## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

**ప్రజాపక్షం/అర్వపల్లి :** ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని డిఎస్‌పి ప్రసన్నకుమార్ హెచ్చరించారు. శనివారం రాత్రి మండల కేంద్రంలోని జాజిరెడ్డిగూడెం గ్రామంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ శాంతియుత వాతావరణం కోసం పకడ్బందీగా చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఎన్నికల సందర్భంగా డబ్బుల పంపిణీ బెదిరింపులు ఓటర్ల పై ఒత్తిడి తదితర అక్రమ చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేయడానికి పటిష్ట భద్రత ఏర్పాటు చేశామన్నారు. అనునిత్యం తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం సిఐ నాగేశ్వరరావు, ఎస్ఐ ఈట సైదులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కూచిపూడి, చిమిర్యాల గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం



**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** మండలంలోని కూచిపూడి, చిమిర్యాల కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చిమిర్యాల్లో కొత్త గురవయ్య, కూచిపూడి గ్రామంలో కాసాని సంధ్యారాణి సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. కూచిపూడి గ్రామంలో ఉపసర్పంచ్‌గా శెట్టి లక్ష్మయ్యను ఎన్నుకున్నారు.

## అభ్యర్థులను గెలిపించండి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** గ్రామపంచాయతీ ఎన్నికల్లో పార్టీబలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పిలుపునిచ్చారు. మిర్యాలగూడ మండలం జంకుతండా బీఆర్‌ఎస్‌పార్టీ సర్పంచ్ అభ్యర్థి ధనావత్ పోలిసూర్యానాయక్‌ను గెలిపించాలని ఆదివారం ఆయన ప్రచారం నిర్వహించి మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధికి చేసిన కృషిని గడపగడపకు వివరించాలని సూచించారు. కాంగ్రెస్‌పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు భాస్కర్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎం.రవీందర్ నాయక్, భిక్షానాయక్, రాజ్‌కుమార్, శ్రీనునాయక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

**ప్రజాపక్షం/గుండాల;** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఆదివారం గుండాల మండల కేంద్రంలో ఎంపిడివో చంఢీరాణి ఆధ్వర్యంలో 22 మంది స్టేజ్ 2 ఆఫీసర్లకు ఎన్నికల నిర్వహణపై ఎన్నికల ప్రత్యేక అధికారి సురేష్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్నికలు సజావుగా నిర్వహించే విధంగా, పలు అంశాల పై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.

# గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా



**ప్రజాపక్షం/చండూరు:** సర్పంచ్‌గా గెలిపిస్తే బంగారిగడ్డ గ్రామాన్ని ఎంఎల్‌ఎ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని సిపిఐ బలపర్చిన కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి పల్లె రాధిక వెంకన్న గ్రామ ప్రజలకు హామీ ఇస్తున్నారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాంగంగా ఆదివారం బంగారిగడ్డ గ్రామంలో సిపిఐ ,కాంగ్రేస్ మిత్రపక్షాల నాయకులతో కలిసి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సర్పంచ్‌గా ఒక్క సారి అవకాశం ఇస్తే బంగారిగడ్డ గ్రామాన్ని మండలంలోనే ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ గ్రామ ఎన్నికల ఇంచార్జీ అనంత చంద్రశేఖర్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య, గ్రామ మాజీ సర్పంచ్‌లు బోయపల్లి జంగయ్య, భిక్షమయ్య,దోటి వెంకటేశ్ యాదవ్, మంచుకొండ సంజయ్ ,ఇరిగి రాజు, బోయపల్లి సైదులు , పల్లె నర్సింహ్మా, అరుణ్ ,శివలింగయ్య, తలారి నర్సింహ్మా, ఇరిగి నర్సింహ్మా పాల్గొన్నారు.

# రోడ్డు వంతెన పనుల వేగం పెంచాలి



**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో 65వ నెంబర్ జాతీయ రహదారిపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి జి కిషన్‌రెడ్డికి స్థానిక బిజెపి నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఆదివారం ఆయన నల్లగొండ జిల్లా కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా ఆయనను కలిసిన నాయకులు వినతి పత్రాన్ని అందజేసిన సందర్భంగా మంత్రికి విషయాన్ని వివరిస్తూ విపరీతమైన రద్దీ ఉన్న రహదారి కావడంతో నిర్మాణ పనులు జాప్యం కావడంతో పట్టణ ప్రజలు, వాహనదారులు అనేక ఇక్కట్లకు గురౌతున్నారని అన్నారు. పట్టణం పూర్తిగా కాలుష్యమయమవుతుందని, చిట్యాల రెండుగా చీలి పోయిన సమస్యాత్మకంగా మారిందని వాపోయారు. నత్తనడకన సాగుతున్న పనులు వేగవంతమయ్యేలా చర్యలు తీసుకోవాలని, త్వరగా పూర్తయ్యేలా చూడాలని వారు కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో పట్టణ శాఖ అధ్యక్షులు గుండాల నరేష్‌గౌడ్ నాయకులు కన్నెబోయిన మహాలింగం, గంజి గోవర్ధన్, కన్నెబోయిన మురళీకృష్ణ తదితరులున్నారు.

# మండలంలో ఏడు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం



**ప్రజాపక్షం/మోతె :** గ్రామ పంచాయితీ ఎన్నికల్లో మండలంలో 29 గ్రామ పంచాయితీలు ఉండగా 7 గ్రామ పంచాయితీలు ఏకగ్రీవం అయినట్లు మండల ఎన్నికల అధికారి తిప్పని ఆంజనేయులు చెప్పారు. ఏడు గ్రామాలు మామిళ్ళగూడెం, విభళాపురం, రాంపురంతండ, రావికుంటతండ, గోల్‌తండ, లాల్ తండ, బల్లు తండలను ఏకగ్రీవంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులు ఏకగ్రీవంగా కావడంతో గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సంబరాలు జరుపుకుంటున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఏడు గ్రామాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు చెప్పారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఏకగ్రీవంగా గెలిచిన సర్పంచ్ అభ్యర్థులకు శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం మామిళ్ళగూడెం గ్రామ సర్పంచ్‌గా ఏకగ్రీవమైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొరవి నాగమణి వీరస్వామి మాట్లాడుతూ ప్రజల సహకారంతో గ్రామంలో ఉన్న బడులు, గుడులను అభివృద్ధి చేయడంతోపాటు త్రాగునీటి సమస్యలేకుండా చూస్తామన్నారు. మరుగు కాల్వల నిర్మాణంతోపాటు ప్రజలు నా దృష్టికి తెచ్చిన ప్రతి సమస్యను శక్తిమేరకు పరిష్కారం చేస్తామని తెలిపారు.

## ఒక్క ఛాన్స్ ఇచ్చి చూడండి

**ప్రజాపక్షం/వేములపల్లి:** ఒక్కసారి ఛాన్స్ ఇచ్చి చూడండి పుట్టిన ఊరు రుణం తీర్చుకుంటా అని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన లక్ష్మీదేవిగూడెం సర్పంచ్ అభ్యర్థి ఎలికేటి భరత్ అన్నారు.ఆదివారం మండలంలోని లక్ష్మీదేవి గూడెం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పార్టీ కార్యకర్తలు అభిమానులతో కలిసి ఇంటింటి ప్రచారం చేస్తూ నేను పుట్టిన గడ్డకు రుణం తీర్చుకునే అవకాశాన్ని కల్పించాలని ఒక సారి సర్పంచిగా నన్ను ఆశీర్వదించాలని అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభిమానులు నాయకులు ఓటర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తేనే అభివృద్ధి

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా ఉండాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండ మండలంలోని చెన్నుగూడెం, దమ్మన్నగూడెం, నర్సింగ్ బట్ల, దండంపల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో జరిగిన ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన చెన్నుగూడెం సర్పంచ్ అభ్యర్థి మర్రి సతీష్ యాదవ్,నర్సింగ్ బట్ల నుంచి జకిరా, దండంపల్లి నుంచి మల్ల బోయిన ఆంజనేయులుతో పాటు అన్ని గ్రామాలలో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను, వార్డు సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## 27 వార్డు స్థానాలు ఏకగ్రీవం

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** మండలంలో రెండో విడత పంచాయితీ ఎన్నికలు జరిగే స్థానాల్లో నామినేషన్ల ఉపసంహారణ పూర్తయింది. దీంతో అధికారులు పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను వెల్లడించి సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులకు గుర్తులు కేటాయించారు. మండలంలోని వివిధ గ్రామ పంచాయితీల పరిధిలో 256 వార్డు స్థానాలకు గాను 27 వార్డు స్థానాలలో సింగిల్ నామినేషన్, ఉపసంహరణ ద్వారా 27 వార్డు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. ఏకగ్రీవమైన స్థానాలలో సింగరెడ్డిపాలెం గ్రామ పంచాయితీ నుండి యరకచర్ల వెంకన్న (అబ్రహం), జల్మలకుంట తండ గ్రామ పంచాయితీ ధరావత్ సౌందర్య లక్ష్మణ్ తదితరులు ఏకగ్రీవమయ్యారు. రెండో విడతల్లో నామినేషన్ల ప్రక్రియ పూర్తి కావడంతో సర్పంచ్, వార్డు స్థానాల్లో పోటీచేస్తున్న అభ్యర్థులంతా ప్రచారాలపై దృష్టి పెట్టారు.

## ఓటర్లు బ్యాలెట్‌తో సమాధానం చెప్పాలి



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చివరకు 17 శాతం మాత్రమే ఇచ్చి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఓటర్లు బ్యాలెట్‌తోనే సమాధానం చెప్పాలని బిజెపి సీనియర్ నాయకులు బైరెడ్డి లక్ష్మమ్మ రాంరెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని అనంతారం గ్రామంలో బిజెపి పార్టీ బలపర్చిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సర్పంచ్ పోటీచేయుచున్న మామిడి రేవతి పరంధాములుకు కండువాలు కప్పి బలపర్చారు. ఈ కార్యక్రమంలో కట్ల నాగార్జున, దంతాల వెంకటేశ్వర్లు, బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పుట్ట సతీష్, ధర్మారెడ్డి, మసుధారెడ్డి, బొల్లం కనకయ్య పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి



**ప్రజాపక్షం/చండూరు:** డిసెంబర్ 11న జరుగనున్న గ్రామ పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ బలపర్చిన సర్చంచ్ అభ్యర్థులతో పాటు వార్డు మెంబర్లుగా పోటీ చేస్తున్న అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని ఉడుతలపల్లి గ్రామంలో కాంగ్రేస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి కావలి శివాని సురేష్ గెలుపు కోరుతూ ఆదివారం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావలి సురేష్ , ఆంజనేయులు , బుషిపాక శంకర్, గంట తులసయ్య, శిలుముల రమేష్, రామలింగం పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

**ప్రజాపక్షం/తుంగతుర్తి :** స్థానిక సంస్థల ఎన్నికల్లో తుంగతుర్తి మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య ప్రజలను కోరారు. ఆదివారం మండలంలోని వెలుగుపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సోలిపురం అశ్విని కన్నారెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే గ్రామాలు అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతాయన్నారు. పదేండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. ఈ ప్రచార కార్యక్రమంలో నాయకులు కృష్ణ, సురేష్‌రెడ్డి, నవీన్‌చారి, కార్యకర్తలు పాల్గొన్నారు.





## ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలి

**ప్రజాపక్షం /చండూరు:** ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునే విధంగా పోలీస్ శాఖ పని చేస్తుందని చండూరు సర్కిల్ సిఐ ఆదిరెడ్డి, ఎస్ఐ వెంకన్న అన్నారు. ఆదివారం మండలంలోని కొండాపురం గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజల ఓటు హక్కు వినియోగం, ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు పాటించాల్సిన నియమ నిబంధనలు వాటి అమలుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ గ్రామ మొదటి పౌరుడుని ఎన్నుకునే బాధ్యత గ్రామంలో ఉన్న ప్రతి ఓటరుకు ఉంటుందని అన్నారు. ఈ ఎన్నికల్లో సరైన అభ్యర్థి ,తమకు నచ్చిన అభ్యర్థిని ఎన్నుకోవాలన్నారు. నేరాలు జరుగకుండా నిరోధించడమే పోలీసుల లక్ష్యమన్నారు. ఒక్క రోజు ఎన్నికల్లో జరిగే పోలింగ్ వ్యవహారంలో స్నేహపూరిత వాతావరణాన్ని చెడగొట్టవద్దని సూచించారు. ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభ పెట్టడానికి మద్యం ,మాంసం ,ఆభరణాలతో మభ్యపెడితే చర్యలు ఉంటాయని సూచించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు పోస్టులు పెడితే ఎప్పటికప్పుడు నిఘా ఉంటుందని ఉల్లంగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ పోలీస్ అధికారి శ్రీకాంత్ ,పోలీస్ సిబ్బంది,యువకులు ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఊపందుకున్న ఎన్నికల ప్రచారం

**ప్రజాపక్షం/వేములపల్లి :** మండలంలో 12 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి మండలంలో ఏ ఒక్క గ్రామపంచాయతీ కూడా ఏకగ్రీవం కాలేదు మొత్తం 42 మంది అభ్యర్థులు గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో పోటీగా నిలిచారు. 291వార్డులకు వార్డు మెంబర్లు బరిలో దిగారు. మండలంలో ఆదివారం నుంచి గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. బరిలో నిలిచిన అభ్యర్థులకు గుర్తులు కేటాయించడంతో ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు అభ్యర్థులు సిద్ధమయ్యారు. వలస వెళ్లిన ఓటర్ల కోసం ప్రత్యేక ప్రణాళికలు చేపట్టారు వారి కోసం ప్రత్యేక తాయిలాలు కూడా ప్రకటించినట్లు విశ్వాసనీయ సమాచారం ద్వారా తెలుస్తుంది, నేటి నుంచి గుర్తులు ముద్రించిన పత్రాలతో జోరుగా ప్రచారం కొనసాగుతుంది.

## అభివృద్ధికి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** గామాల్లో అభివృద్ధి కోసం కాంగ్రెస్ తరుపున పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు తుమ్మల యుగంధర్ పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఆదివారం రఘునాథపాలెం మండలంలోని కెవి బంజర, మూలగూడెం, రజబ్అలీ నగర్, ఎన్వి బంజర, పంగిడి, పాపటపల్లి, జికె బంజర, విఆర్ బంజర, చిమ్మపుడి, కోటపాడు, కోయచలక గ్రామాల్లో కాంగ్రెస్ తరుపున పోటీ చేస్తున్న అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిందని తెలిపారు. సుస్థిర పాలనకు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేయనున్నట్లు తెలిపారు.



## శ్రీనివాస్‌రెడ్డి గెలుపు అభివృద్ధికి మలుపు


**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** గ్రామపంచాయతీ ఎన్నికల్లో సీపీఐ, సీపీఎం పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డికి కేటాయించిన బ్యాట్ గుర్తుపై ప్రజలు అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం మిర్యాలగూడ మండలం యాదగిరిపల్లి గ్రామంలో శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి హయాంలో హరిజనవాడలో ఐదు ఎకరాల్లో 150 మందికి ఇండ్ల స్థలాలు, ఇండ్లు నిర్మించి ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. నేటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 80 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి పేదలకు సన్నబియ్యం అందిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో అన్నబోయిన వెంకట్య, కన్నెకంటి రామకృష్ణ, గోపి, ముడుసు పుల్లయ్య, బంటు రామస్వామి, రామచంద్రు, చంద్రమౌలి, సురేష్, నరసింహా, పరమేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి ఇంటింటి ప్రచారం



**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్:** మండల కేంద్రంలో గ్రామపంచాయతీ స్థానిక ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి త్యాగం పద్మ పెద్దిరెడ్డి రామాలయంలో ప్రత్యేక పూజలు చేసి ఇంటింటి ప్రచారం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ఇంటింటి ప్రచారంలో బ్యాట్ గుర్తు చేయించుకుంటూ ఓటర్లను బ్యాట్ గుర్తుకు ఓటు వేసి వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు, ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ షాగం నాగిరెడ్డి,మాజీ పిఏసి ఎస్ చైర్మన్ కాంసాని సాంబశివారెడ్డి, నాయకులు అంజిరెడ్డి,కృష్ణారెడ్డి, పిట్టల కృష్ణ,రాపోలు సోమయ్య, వెంకట్ రెడ్డి, పసుపులేటి కృష్ణ, రామ్ రెడ్డి, నర్సిరెడ్డి, గాల్ రెడ్డి, నల్లబోతు సైదయ్య నరసింహారావు,భాస్కర్ రెడ్డి,వీరారెడ్డి,ఎస్ కే సుభాన్,సైదిరెడ్డి, అక్రమ్,సైదులు పాల్గొన్నారు.

## శేరుబావి గూడెం సర్పంచ్‌గా అంజిరెడ్డి ఏకగ్రీవం



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** తెలంగాణ ప్రభుత్వం నిర్వహించనున్న స్థానిక సంస్థఎన్నికలలో భాగంగా మొదటి దశలోజరుగు నార్కట్ పల్లి మండలంలోని29 గ్రామాల సర్పంచి ఎన్నికలలో శేరుబావి గూడెం గ్రామ సర్పంచ్ గా బిఆర్ఎస్ పార్టీకి చెందిన బత్తుల అంజి రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శేరుబావి గూడెం గ్రామ సర్పంచ్‌గా జనరల్ కేటగిరీకి కేటాయించగా కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీ ల నుంచి నామినేషన్లకు వేశారు. గ్రామస్తులు, రైతులు,పెద్దలు, ప్రజా ప్రతినిధులు గ్రామ అభివృద్ధి కోసం ఏకగ్రీవానికి మొగ్గుచూపారు.గ్రామ అభివృద్ధికై అంజిరెడ్డిని ఎన్నుకున్నారు . ఏకగ్రీవానికి సంపూర్ణ సహకారం అందించినందుకు అంజిరెడ్డి గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా గ్రామంలోని 8 వార్డులను కూడా ఏకగ్రీవం చేసుకున్నారు. 8 వార్డులలో నాలుగు వార్డులు బిఆర్ఎస్ కు కేటాయించగా, మరో నాలుగు వార్డులు సిపిఎం పొత్తుతో కలిపి కాంగ్రెస్ పార్టీ దక్కించుకుంది. ఈ గ్రామానికి ఉపసర్పంచి గా 1 వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి పబ్బతి రెడ్డి సంపత్ రెడ్డిని ఎన్నుకున్నారు. అదేవిధంగా వార్డు సభ్యులు గా 2వ దేపఅండాలు,3వ అలుగు బెల్లి కరుణాకర్ రెడ్డి,4వ జోగు లక్ష్మి ప్రసన్న,5వ నంద్యాల అశోక్ రెడ్డి,6వ జోగు స్వామి,7వబొల్లెదు సైదులు, 8వ అలుగుబెల్లి పద్మలను ప్రకటించారు. ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన శేరుబావి గూడెం గ్రామ పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఎన్నుకోబడిన సభ్యులు గ్రామస్థుల ముందు హామీ ఇచ్చారు.

## గ్రామాభివృద్ధికి పాటుపడుతా

**ప్రజాపక్షం/చివ్వెంల :** ఓటర్లు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తే గ్రామాభివృద్ధికి పాటుపడుతానని మండలంలోని ఉండ్రుగొండ గ్రామ పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి గుడిసె రామకృష్ణ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతానన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలైన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, అర్హులైన వారికి ఫించన్లు అందించేలా చూస్తానన్నారు. రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపడుతానని చెప్పారు. తన గెలుపుతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని ఓటర్లు గుర్తించాలని కోరారు.



## ఆశీర్వదిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా



**ప్రజాపక్షం/నూతనకల్ :** ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే గ్రామాభివృద్ధి, మౌళిక వసతుల రూపకల్పనకు అహర్నిశలు కృషి చేస్తానని మండలంలోని అలుగునూరు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బంటు బద్రి అన్నారు. ఆదివారం గ్రామంలో నిర్వహించిన ప్రచారం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గ్రామ నాయకులు తనను ఆశీర్వదించి సర్పంచ్ ఎన్నికల్లో కత్తెర గుర్తుపై ఓటు వేసి తనను గెలిపిస్తే గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గ్రామంలో డాంబర్ రోడ్డు వేయిస్తానని అదేవిధంగా నిరుపేదలైన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉ న్నా తన దృష్టికి తీసుకవస్తే వాటి పరిష్కార మార్గాన్ని ఎంచుకొని కార్యసాధనకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉం టూ గ్రామాభివృద్ధి కొరకై వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానన్నారు. ప్రజలంతా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## రుణం తీర్చుకుంటా



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం మర్రిపడిగ గ్రామ సర్పంచ్‌గా ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి పాటుపడుతూ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్ది రుణం తీర్చుకుంటానని గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గూడెపు కుమార్ గ్రామ ప్రజలకు వివరించారు. గ్రామంలోని మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, గ్రామ పంచాయతీ అభివృద్ధికి ఎప్పటికప్పుడు ముందుండి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తూ గ్రామ పంచాయతీని ఉత్తమ గ్రామ పంచాయతీ తీర్చిదిద్దుతానని, గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఉచితంగా మంచినీటిని అందిస్తానని, ఎస్సీ, ఎస్టీ, బిసిలకు పన్నులను రద్దు చేసి, గ్రామంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తానని అన్నారు.

## మెగావత్ లక్ష్మి ఏకగ్రీవం

**సర్పంచ్‌ల బరిలో అరవై రెండు మంది**



**ప్రజాపక్షం/హాలియా:** అనుముల మండలంలోని 19 గ్రామపంచాయతీలకు జరగనున్న ఎన్నికల బరిలో 62 మంది అభ్యర్థులు ఉన్నారు. అనుముల మండలంలో మొత్తం 24 గ్రామపంచాయతీలకు గాను నాలుగు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కాగా ఒక గ్రామ పంచాయతీ గ్రామానికి కేటాయించిన రిజర్వేషన్లలో తమ అన్యాయం జరిగిందంటూ ప్రజలు ఎన్నికలను బహిష్కరించారు.దీంతో 19 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. వీటి బరిలో 62 మంది సర్పంచ్ అభ్యర్థులు 136 మంది వార్డు సభ్యులు ఉన్నారు. ఏకగ్రీవం అయినా గ్రామపంచాయతీలు కాశి వారి గూడెం సర్పంచ్ గా షేక్ కరీం, నాయుడుపాలెం సర్పంచ్‌గా కందుల మదన్ రెడ్డి,పంగవాని కుంట తండా సర్పంచ్‌గా మెగా మెగావతి లక్ష్మి, శ్రీనాథపురం సర్పంచ్‌గా మల్ రెడ్డి సీతమ్మలు ఎన్నికయ్యారు.


## 12 మంది సర్పంచ్‌లు ఏకగ్రీవం

**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్:** మండల పరిధిలోని 36 గ్రామ పంచాయతీ లలో 12 గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి, ఇన్చార్జి ఎంపీడీవో బిక్షమయ్య అన్నారు, నాయకుని తండా సర్పంచిగా, మేరావత్ పూల బిచ్చాలు నాయక్, తిమ్మాయపాలెం సర్పంచ్ గా జరుపుల తులసి శౌరి నాయక్, సపవత్ తండా సర్పంచ్ గా జటావత్ బిక్యా నాయక్, గూడుమడక సర్పంచ్ గా పికిలి సీన్యా నాయక్, జాల్ తండా సర్పంచ్ గా భామిని శర్మన్ నాయక్, తునికినూతుల సర్పంచ్ గా జటావత్ బోడకా నాయక్, గరకనేటి తండా సర్పంచ్ గా సపవత్ బాలు నాయక్, కిచ్చ తండా సర్పంచ్ గా వాంకుడోత్ లాలు నాయక్, పెద్ద బావి తండా సర్పంచ్ గా జటావత్ కమల కసన నాయక్, శీతల తండా సర్పంచ్ గా ఇస్లావత్ అంబాలి బాలు నాయక్, పిలిగుండ్ల తండా సర్పంచ్ గా జటావ త్ సక్క నాయక్, జువి చెట్టు తండా సర్పంచ్ గా సపవత్ బక్ష నాయక్ లు నామినేషన్ ఉపసంహరణ ముగిసినందున ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, 24 గ్రామ పంచాయతీల అభ్యర్థుల అభ్యర్థులకు గుర్తులు కేటాయించారు, డిసెంబర్ 14న ఎన్నికలు నిర్వహిస్తారని తెలిపారు.

# వివి పాలెంలో త్రిముఖ పోటీ

**-గెలుపులో జగ్యాతండా కీలకం**







**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మండల పరిధిలోని వి. వెంకటాయ పాలెం గ్రామంలో త్రిముఖ పోటీ నెల కొంది. సిపిఐ, కాంగ్రెస్ ల మధ్య హోరా హోరిగా పోరు కొనసాగుతుండగా బిఆ ర్ఎస్ కూడా పోటీనిస్తుంది. ఇది బిఆర్ ఎస్ చివరి వరకు పోటీలో ఉంటుందా లేదా అన్న సందిగ్దం ఓటర్ల మదిలో నెల కొంది. సర్పంచ్ స్థానానికి సిపిఐ, కాంగ్రెస్, బిఆర్ఎస్ తరుపున పోటీ పడుతున్నారు. సిపిఐ నుంచి శాఖ మూరి శ్రీనివాసరావు, కాంగ్రెస్ నుంచి కాపా ఆదినారాయణ, బిఆర్ ఎస్ నుంచి కుతుంబాక నరేష్ లు పోటీ పడుతుండగా 12 వార్డులకు మూడు పార్టీల తరుపున అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ప్రధానంగా సిపిఐ కాంగ్రెస్ ల మధ్య పోటీ ఉండగా బిఆర్ఎస్ తరుపున పోటీ చేస్తున్న అభ్యర్థి కూడా గట్టి పోటీ ఇస్తున్నారు. ముగ్గురు అభ్యర్థులు గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. సిపిఐ అభ్యర్థి శాఖ మూరి శ్రీనివాసరావు గత ఐదేండ్లు సిపిఐ పాలనలో గ్రామంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ గెలిపిస్తే చేపట్టనున్న పనులను వివరిస్తూ సుపరిపా లనకు ఓటేసి గెలిపించాలని ఓట్లు అభ్యర్థిస్తున్నారు. కాంగ్రెస్ తరుపున పోటీ చేస్తున్న కాపా ఆదినారాయణ గతంలో తాను సర్పంచ్గా ఉన్న ప్పుడు చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఇప్పుడు గెలిపిస్తే ఎలాంటి అభివృద్ధి చేపడతానో ప్రచారంలో వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. బిఆర్ఎస్ తరుపున పోటీ చేస్తున్న కుతుంబాక నరేష్ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ప్రచారం నిర్వహి స్తున్నారు. గ్రామంలో మొత్తం 3,570 ఓట్లు ఉన్నాయి. అందులో జగ్యా తండాలో నాలుగు వార్డుల పరిధిలో సుమారు 1200 ఓట్లు ఉన్నట్లు సమాచారం. గ్రామంలో పాతూరు, కొత్తపేట లో సిపిఐ, కాంగ్రెస్ తరు పున పోటీ చేస్తున్న అభ్యర్థులు సమానంగా ఓట్లు పడతాయన్న చర్చ నడుస్తుంది. జగ్యాతండాలో 1200 ఓట్లు ఉండగా అక్కడ ఎవరు ఎక్కువ ఓట్లు తెచ్చుకుంటే గెలుపు వారిదేనన్న చర్చ జోరుగా సాగుతుంది. ఇదే క్రమంలో బిఆర్ఎస్ తరుపున పోటీ చేస్తున్న అభ్యర్థి కూడా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తుండగా ఇది పోలింగ్ వరకు ఉంటుందా అన్న చర్చ సాగుతుంది. పోలింగ్ సమయానికి బిఆర్ఎస్ తమ ఓట్లను తమకు అనుకూలంగా వేసుకుంటుందా లేదా ఇతరులకు బదలాయిస్తారా అన్న చర్చ కూడా గ్రామంలో జోరుగా సాగుతుంది. ప్రధానంగా సిపిఐ, కాంగ్రెస్ పార్టీ ల మధ్య హోరాహోరీ పోరు సాగుతుండగా సిపిఐకి గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తుంది. చివరి రెండు రోజులు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడం కూడా అభ్యర్థుల గెలుపుకు ముఖ్యం కానుంది. అదేవిధంగా గ్రామంలో ఓట్లు ఉండి ఇతర ప్రాంతాల్లో ఉంటున్న వారికి అభ్యర్థులు ఫోన్ చేసి ఓట్లు వేసేందుకు రావాలని ఫోన్లలో సంప్రదింపులు జరుపుతున్నారు.

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

**- బిఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ కళ్లెం వెంకట్‌రెడ్డి**
**- జోరుగా గోళ్లపాడు సర్పంచ్ అభ్యర్థిని శ్రావణి ప్రచారం**



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** గుండు శ్రావణిశ్రీనివాస్ ఉంగరం గుర్తుపై ఓటు వేసి అభివృద్ధి సంక్షేమాన్ని ఆశీర్వదించాలని, బిఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ కళ్లెం వెంకట్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చా రు. ఆదివారం ఖమ్మంరూరల్ మండలం గోళ్లపాడులోని ఊటవాగుతం డలో సర్పంచ్ అభ్యర్థి గెలుపుపై ముమ్మర ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడి తండవాసులతో మాట్లాడి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్గా శ్రావణిని ఆశీర్వదిస్తే, మీరు చెప్పిన సమస్యలన్ని పూర్తి చేపించే భాద్యతనాదేనన్నారు. చెప్పుకుంటున్నని కాదు కానీ ఈ ప్రాంతంలో ఎటువంటి హామీలు ఇవ్వని, పనులతో పాటు అనేక అభివృద్ధి, సంక్షేమపథకాలను అమలు చేసినట్లు వివరిం చారు. ప్రజల తలలో నాలుకలా పిలిస్తే పలికే సర్పంచ్ అభ్యర్థినికి పట్టం కట్టాలన్నారు. ప్రధానంగా డ్రైనేజీలు, సీసీరోడ్డు, పొలాల, గ్రామాలలోకి వెళ్లే లింక్‌రోడ్లను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. అలాగే 10వ వార్డు మెంబర్ వెలుతూరి సతీష్ గ్యాస్ పోయి గుర్తుపై ఓటు వేసి ఆశీర్వ దించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోళ్లపాడు గ్రామశాఖ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు స్వెట్టర్లు అందజేసిన పోలీసులు

**పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన పారిశుద్ధ్య కార్మికులు**







**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీలో పనిచేస్తున్న 40 మంది పారి శుద్ధ్య కార్మికులు తెల్లవారుజామున చలి తీవ్రతకు తట్టుకోలేక తల్లిలోనే పనిచేసుప్తున్న తీరును చూసిన వైరా ఎస్సై పుప్పాల రామారావు ఆది వారం పారిశుద్ధ్య కార్మికులకు వైరా పోలీస్‌స్టేషన్ నందు పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వెట్టర్లు, రెండవ ఎస్సై పవన్‌తో కలిసి పారిశుద్ధ్య కార్మికులకు స్వెట్టర్లు అందజేశారు. ఈ సందర్భంగా వైరా ఎస్సై పుప్పాల రామారావు మాట్లాడుతూ చలి తీవ్రత పెరగడంతో చలికి గజగజ వణుకుతూ సూర్యుడు ఉదయించే వరకు ప్రజలు ఇంట్లో నుండి బయటకు అడుగు పెట్టడానికి భయపడుతున్నారు. కాని మున్సిపాలి టీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు తెల్లవారుజామున 4 గంటలు నుంచి రహదారులను శుభ్రపరుస్తూ చెత్తను పదార్థాలను తరలించి శుభ్రతకు పునాది వేస్తున్న వారికి ప్రతిఒక్కరూ అండగా ఉండాలని వారి కష్టాల్లో పాల్పంచుకోవాలని వారికి చేయూతను అందించాలని పారి శుద్ధ్య కార్మికులను మనందరం పూజించాల్సిన విషయమని ఆయన అన్నారు. చలి తీవ్రత దృష్ట్యా నూలు స్వెట్టర్లు అందించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులు ఎస్సై రామారావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ శానిటేషన్ అధి కారి వీరన్న, వెంకట్రావు, నాగరాజు, పోలీస్ సిబ్బంది నర్సింహారావు, చంద్రశేఖర్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# జవ్వాజి అశ్విని గెలిపించండి : ఎమ్మెల్యే





**ప్రజాపక్షం/వైరా:** తాటిపూడి కాంగ్రేస్ పార్టీ గ్రామ సర్పంచ్ అభ్యర్థిని జవ్వాజి అశ్వినిని విజ యాన్ని కాంక్షిస్తూ ఆదివారం వైరా ఎమ్మెల్యే మాలతు రాందాస్‌నాయక్ తాటిపూడి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ విద్యావం తురాలు అయిన అశ్విని గెలిపించండి, గ్రామ అభివృద్ధికి పట్టం కట్టండి అని ఆయన అన్నారు. జవ్వాజి నాగరాజు, అశ్విని దంపతులు యువకులు ఉత్సాహవంతులు నిరంతరం ప్రజా సమ స్యల కోసం పోరాడతారని మీ గ్రామంలోని ప్రతి సమస్యను వారు పరిష్కరించే విధంగా కృషి చేస్తారని, మీరు జవ్వాజి అశ్విని ఉంగరం గుర్తుకి ఓటు వేసి గెలిపిస్తే అశ్విని గెలుపు అభివృద్ధికి మలుపుగా మారుతుందని గ్రామ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, కాంగ్రేస్ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి, జవ్వాజి కృష్ణయ్య, తాతా నిర్మల, పలువురు కాంగ్రేస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీలు, వస్తువులు పంపిణీ




**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** సన్‌రైజ్ అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీలు, వస్తువులు పంపిణీ చేశారు. ఆదివారం మండల పరిధిలోని రఘునాథ పాలెం గ్రామంలో గల అంగన్ వాడీ కేంద్రానికి సన్‌రైజ్ అభ్యు దయ సేవా సమితి వైస్ ప్రెసి డెంట్ ఏనుగు శివరాఘవ మాతృ మూర్తి భవాని జ్ఞాపకార్థం అంగ న్వాడీ కేంద్రానికి కుర్చీలు, చాపలు, కూలింగ్ వాటర్ క్యాన్, రైస్ కుక్కర్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ బాధ్యులు మాట్లాడుతూ సన్‌రైజ్ సంస్థ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో అవస రమైన వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సన్‌రైజ్ సేవా సంస్థ బాధ్యులకు అంగన్‌వాడీ టీచర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ మాలతి దాస్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్‌బాబు, ఏనుగు కిరణ్‌బాబు, అంగన్‌వాడీ టీచర్ రాణి తదితరులు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసు నమోదు

**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని పాత ఎర్రబోయినపల్లి గ్రామంలో ఓ వ్యక్తిపై హత్యయత్నం కేసు నమోదు అయినట్లు ఎస్సై హరిత తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం... మండల పరిధిలోని పాత ఎర్ర బోయినపల్లి గ్రామానికి చెందిన నల్లగట్ల అనిల్ పై పాత గొడవలు నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన కొంగల నాగరాజు అను వ్యక్తి బీరు సీసా తో పొడిచి హత్య ప్రయత్నం జరిగిందని బాధితుల తండ్రి నల్లగట్ల తిరపయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్ఐ హరిత పేర్కొన్నారు.

# కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిని గెలిపించండి



**ప్రజాపక్షం/కల్లూరు:** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపిం చాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి గ్రామపంచా యతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం పేరు వంచలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన సభ్యురాలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అర్హులం దరికీ అందుతున్నాయని 17వ తేదీన జరగబోయే గ్రామ పంచా యతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ , వార్డు అభ్యర్థులను గెలిపించి పట్టం కట్టా లని ప్రజలను కోరారు. గ్రామంలో కుక్కలు, కోతులు బెడద నివారణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుం టామని పేర్కొన్నారు. పేరు వంచ గ్రామంలో సిసి రోడ్లు, వడ్డీ లేని రుణాలు ప్రమాద బీమా రేషన్ కార్డులు సన్నబియ్యం సన్నధాన్యానికి బోనస్ ఇందిరమ్మ ఇండ్లు అనేక రకాల సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయని ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆ విధంగా రాబోయే రోజుల్లో ఇంకా పథకాలను అందజేస్తామని పేర్కొన్నారు. కనుక గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ బలపరిచిన వ్యక్తులను గెలిపించినట్లయితే గ్రామాలను అభివృద్ధి పథంలో ముందు ఉంచుతా మని పేర్కొన్నారు. పేరువంచ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మధుసూదన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ తోపాటు మండల నాయకులు పసుమర్తి చందర్‌రావు, గ్రామ మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.